జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం, మార్చి 04, 2024 పేజీలు 05

## ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి కరాటే ఎంతో దోహదపడుతుంది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే పోటీలను ప్రారంభించిన 'ఆది'



2లో..



## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ సునీల్ రావు

కరీంనగర్, మార్చి 3, (ప్రజా జ్యోతి): ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా అందరం కలిసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ వై సునీల్ రావుతో కలిసి జడ్పీ చైర్ పర్సన్ విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలియో వ్యాధిని రూపుమాపేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. మూడు రోజులపాటు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. చిన్నారులు సంపూర్ణ మిగతా 2లో..

# కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ

- కండిషన్ల పేరుతో 6 గ్యారంటీల్లో కోత పెడుతున్నారు
- వెయ్యి మందిని పెండ్లికి పిలిచి 10 మందికి అన్నం పెడతానంటే ఎలా?
- ఎన్నికల హమీలన్నీ అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్లు కావాలి
- ఎక్కడి నుండి నిధులు తీసుకొస్తారో సమాధానం చెప్పాలి?
- మోదీలేని భారత్ ను ఊహించుకోలేం
- ప్రధాని ఎవరో కాంగ్రెస్ చెప్పలేని దుస్థితి
- పోరాటాలు మావి... అధికారం కాంగ్రెస్ దక్కించుకుంది
- రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన మోదీకి థ్యాంక్స్
- కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా
- ప్రజాహిత యాత్రలో బండి సంజయ్



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ దోఖాబాజీ(మోసపూరిత) పార్టీ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటికి కోతలు పెడుతూ ప్రజలను మోసం చేస్తోందన్నారు. లక్షలాది కుటుంబాలు గత పదేండ్లు ఇండ్లు కోసం అల్లాడుతుంటే నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు ఇస్తామనడం ఎంత వరకు సమంజసమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే వెయ్యి మందిని పెండ్లికి పిలిచి అందులో 10 మందికి మాత్రమే అరిటాకులో మిగతా 2లో..



## డ్రగ్స్, గంజాయి నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

5కె రన్ విజేతలకు బహుమతులు ప్రధానం

సిరిసిల్ల, మార్చి 3, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలనపై సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన 5కె రన్ కు భారీ స్పందన లభించింది. ఈ 5కె రన్ లో చిన్న, పెద్ద,యువతి, యువకులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ 5కె రన్ లో ముఖ్య అతిథులుగా కలెక్టర్ అనురాగ్ జయంతి, మిగతా 2లో..






## ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి కరాటే ఎంతో దోహదపడుతుంది

వేములవాడ, మార్చి 3, (ప్రజాజ్యోతి): ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి కరాటే ఎంతో దోహదం చేస్తుందని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల ను ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కరాటే శిక్షణ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పట్టుదల ఆత్మస్థైర్యం,మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ద విద్యలలో తమ పిల్లలను నైపుణ్యం సాధించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. తండ్రులు పిల్లలని చదువుతో పాటు క్రీడాల్లో రాణించేలా ప్రోత్సహం అందించాలని అన్నారు. ప్రభుత్వం తరుపున క్రీడాకారులకు క్రీడాప్రాంగణలతో పాటు మెరుగైన సౌకర్యంలు కలిపిస్తాం అన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, డీఐఓ సాజిదా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ నవీన, అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**విజిటర్స్ షెడ్డును ఆధునీకరించండి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఉన్న విజిటర్స్ షెడ్డును ఆధునీకరించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఆదివారం షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా ఇందులో షెల్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. బెడ్స్, కుర్చీలు, లాకర్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రాత్రిపూట రోగుల కుటుంబ సభ్యులు ఉండేలా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. వారం రోజుల్లో ఈ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చిన్నపిల్లల వార్డుల్లోకి ఎప్పుడు పడితే అప్పుడు రోగుల కుటుంబ సభ్యులను పంపించవద్దని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిని నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మచ్చ శేఖర్



రాయికల్ మార్చి 03 (ప్రజా జ్యోతి) : రాయికల్ లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరం గాను అధ్యక్షులుగా మచ్చ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ పట్టణంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కుర్మ సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు జడ్ సి కాటిపెల్లి రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,లయన్స్ డిసి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్, ఎద్దండి దివాకర్,గంప ఆనందం, దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్,కొయ్యేడి మహిపాల్, సుదవేణి మురళి,ఆడెపు రాంప్రసాద్,ఇందూరి గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ







మొదటిపేజీ తరువాయి...

అన్నం పెట్టినట్లుగా ఉందని విమర్శించారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలే ఇవ్వలేని పరిస్థితి ఉందని, అప్పుల్లో ఉన్న తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేయాలంటే రూ.5 లక్షలు కోట్లు అవసరమని, ఆ నిధులు ఎక్కడి నుండి తెస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోదీ లేని భారత్ ను ప్రజలెవరూ ఊహించుకోవడం లేదన్నారు. మోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా హుజూరాబాద్ పట్టణంలో పాదయాత్ర చేసిన బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ....నన్ను రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీగారికి, అమిత్ షా, జేపి నడ్డా గారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు. నాపై విశ్వాసంతో టికెట్ ఇచ్చిన పార్టీ నేతలకు ధన్యవాదాలు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం మర్చిపోలేను. నా జీవితం మీకే అంకితం. మీరు వేసిన ఓటువల్లే రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటాలు చేయించి అండగా నిలిచేలా చేసింది. కష్టాల్లో ఉన్న పేదవాడికి భరోసా ఇచ్చింది. కరీంనగర్ అభివృద్ధికి 12 వేల కోట్ల నిధులు తెచ్చింది. జాతీయ ప్రధాన కార్యదర్శిని చేసింది. తొలి జాబితాలోనే సీటు ఇప్పించింది. ఇదంతా మీ చలువే. నా జీవితాంతం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతా. మళ్లీ ఎంపీగా గెలిపిస్తే ప్రధానిని ఒప్పించి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో కరీంనగర్ ఆదర్శంగా నిలిచేలా క్రుషి చేస్తా...దేశమంతా మోదీ గాలి వీస్తోంది. ప్రజాహిత యాత్రలో భాగంగా వేమలవాడ, సిరిసిల్ల, హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో పర్యటించాను. ప్రజలు ఆదరిస్తున్నారు. అనూహ్య స్పందన లభిస్తోంది. నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిని చేస్తామని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మాకు పోటీయే కాదు. గతంలో కంటే భారీ మెజారిటీతో విజయం సాధిస్తాననే నమ్మకం ఉంది. కాంగ్రెస్ పార్టీ దోఖాబాజ్ పార్టీ. 6 గ్యారంటీల విషయంలో ప్రజలను మోసం చేస్తోంది. నియోజకవర్గానికి 3 వేల 5 వందలు ఇండ్లు కట్టించి 5వ హామీ నెరవేరుస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. వామ్మో వీళ్ల మాటలు వింటుంటే మతిపోతోంది. ఎన్నికలకు ముందు ఎట్లాంటి కండిషన్లు లేకుండా అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ కు ఓటేస్తే మహిళలకు ప్రతినెలా రూ.2500లు, ఆసరా కింద రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తారని భావించారు. అవికూడా వంద రోజుల్లో ఇస్తారనుకున్నారు. కానీ వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు కాలేదు... 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలోని హామీలన్నీ అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్ల నిధులు అవసరం. అప్పుల్లో ఉన్న తెలంగాణ ఎక్కడి నుండి నిధులు తీసుకొస్తారా? ఇప్పటికే రాష్ట్రంలో అర్హులైన 10 లక్షల మంది పేద కుటుంబాలకు ఇంత వరకు కొత్త రేషన్ కార్డులే ఇవ్వలేదు. వాళ్లకు 6 గ్యారంటీలకు అసలే నోచుకోవడం లేదు. పోనీ రేషన్ కార్డులున్న వాళ్లకైనా ఇస్తున్నారా? అంటే అదీ లేదు. రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులుంటే.. అందులో 40 లక్షల మందికి మాత్రమే 5 వందలకే గ్యాస్ సిలిండర్, 2 వందల యూనిట్లు ఉచిత కరెంట్ ను అమలు చేస్తున్నరు. మిగిలిన 50 లక్షల మందికి కోత పెట్టిర్రు.. ఇప్పుడేమో నియోజకవర్గానికి 3 వేల 500 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఇస్తరట. కొత్తవి కట్టిస్తారా.? శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లు ఇస్తరా.? రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలు ఇండ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నయ్. దరఖాస్తుల మీద దరఖాస్తులు పెట్టి ఆఫీసుల చుట్టూ ఇన్నాళ్లు కాళ్లు అరిగేలా తిరిగిర్రు... ఇప్పుడేమో 3వేల 500 మందికే ఇస్తామంటే మిగిలిన వాళ్ల సంగతేంది? వీళ్ల తీరు ఎట్లుందంటే.... పెండ్లికి వెయ్యి మందిని పిలిచి అరిటాకులు వేసి... 10 మందికే అన్నం పెట్టి... మిగిలిన వాళ్లు వెయిట్ చేయండి...తరువాత పెడతాం అన్నట్లుంది. ఎన్నికలప్పుడు ఈ కండిషన్లు ఎందుకు పెట్టలే... ఇవేనా 6 గ్యారంటీలంటే... ఈ హామీలను చూస్తుంటే... 6 గ్యారంటీలు కాదు... కాంగ్రెస్ 6 మోసాలని ప్రజలకు అర్థమైంది... కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న 420 హామీలు కాదు... తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది. ఒక్క మహాలక్ష్మీ పథకానికి రూ.50 వేల కోట్లకుపైగా కావాలి నిధులు ఎక్కడి నుండి తెస్తారో చెప్పాలి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పైల వెంకటరెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, వద్నాల విజయ్, నల్ల సుమన్, రావుల వేణు, అంకతి వాసు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి



మొదటిపేజీ తరువాయి..

ఎస్పీ అఖిల్ మహాజన్ లు హాజరై, విజేతలుగా నిలిచిన 15 మందికి సైకిళ్ళు బహుమతిగా అందించారు.సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్, నేతన్న చౌక్, కొత్త చెరువు, చంద్రంపేట మీదుగా తిరిగి అంబేద్కర్ చౌక్ వరకు 5కె రన్ సాగింది. అనంతరండ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గలా పౌరులుగా సమాచారం అందించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు జిల్లా కలెక్టర్,ఎస్పీ లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నెట్టేసుకుంటున్నారని అన్నారు. భావి జీవితానికి అవరోధంగా నిలుస్తున్న మత్తు పదార్థాలను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బింగించాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యువత మత్తు పదార్థాల బారిన పడకుండా యువతను ఉత్తేజ పరిచే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలన అవగాహన 5కె రన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యువత ముఖ్యంగా మతుపదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత పురోగతికి అవరోధంగా నిలుస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని సమూలంగా డ్రగ్స్, గంజాయి నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలన్నారు. యువత మత్తుపదార్థాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ కి సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించాలని పిలుపునిచ్చారు.జిలాల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో డ్రగ్స్, గంజాయి కి అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించడానికి డి-ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాధకద్రవ్యాల నిర్మూలన అవగాహన 5కె రన్ కి అనూహ్య స్పందన రావడం జరిగిందని, త్వరలో జిలాల్లో మారథాన్ పోటీలు ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. గత నెల రోజుల నుండి ఈ 5కె రన్ నిర్వహణ కోసం కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది జిల్లా ఎస్పీ అభినందించారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, యువత ఇలాంటి గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల బారిన పడితే కలిగే అనర్థాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, డాక్టర్లు, యువతి, యువకులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించండి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు**

గోదావరిఖని, మార్చి 3 (ప్రజా జ్యోతి) గోదావరిఖని ఆసుపత్రిలో కనీస సౌకార్యాలు కల్పించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు.ఆదివారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు బృందం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఆస్పత్రిలో అందుతున్న సేవలను సౌకర్యాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏడుకొండలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బీపీతో పాటు నరాలకు సంబంధించి అనేకమైన సమస్యలతో పేషెంట్స్ ఎక్కువగా వస్తున్న దృష్ట్యా నరాల స్పెషలిస్ట్ డాక్టర్ ను నియమించాలన్నారు.ఆసుపత్రిలో కనీసం మంచినీటి సౌకర్యం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాధిత పేషెంట్లు బంధువులు(అటెండెన్స్) బయట నుండి మంచినీరు కొనుక్కున్న వచ్చే దుస్థితి వచ్చిందన్నారు. పేషెంట్స్ వద్దకి బంధువులు వస్తే బెండు పక్కన కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని, ఇప్పటికైనా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించి మంచినీరు శానిటేషన్ వాష్ రూమ్ లో తదితర వసతులు కల్పించాలని సూపరిండెంట్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంది చంద్రయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగరేణి కాల్ రిస్ లేబర్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ముదిగంటి దామోదర్ రెడ్డి,నాయకులు సల్ల రవీందర్, పెగడపల్లి రాజనర్సు , బెక్కం వీరేందర్, కంది చందు, తుంగపిండి కిరణ్ కుమార్, ఎన్ స్వరాజ్యం , బరిగెల కళావతి , చిట్యాల అశ్విని , రోడ్డ బానమ్మ , కూసే నర్మదా , మాటేటి లక్ష్మి , సుందిళ్ల స్వామి , ఎస్ మల్లయ్య , కొండే శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్ పల్లి పట్టణ ప్రజానీకం

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 3 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూదరి సుధాకర్ గౌడ్ జ్యోతి దంపతుల కుమారుడైన హరి హరన్ గౌడ్ మధు శ్రీ నూతన వధూవరుల వివాహ మహోత్స వానికి ఆదివారం పట్టణంలోని వెంక రెడ్డి గార్డెన్ కు పట్టణ నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఈ వివాహ వేడుకలో ఆర్కెస్ట్రా బృందం వారు పలు పాటలు పాడి పలువురిని ఆకర్షింప చేశారు ఇందులో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షింపజేశాయి. ఈ వివాహ వేడుకలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, పట్టణ నలు మూలల నుండి పలు మండలాల గౌడ సంఘ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం నాయకులు, వై ఎస్ ఎ యూత్ బృందం తదిత రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది పుప్పాల లింబాద్రి**




మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 3 ( ప్రజా జ్యోతి) :విద్యార్థు లకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలని డిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది ఉప్పల లింబాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ట్విట్టర్ ద్వారా తెలుపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం నుండి రాలేదని కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బంది లకు గురిచేస్తున్నారని వారి చదువులకు అటంకాలు కలిగిస్తు న్నారని వెంటనే ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కింద డబ్బులు విడుదల చేయాలని కోరారు.

## పోలియో రహిత సమాజం నిర్మించాలి

**ఎంపీపీ**

జగిత్యాల రూరల్, మార్చి 3 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండల్ నర్సింగపూర్ గ్రామంలో ఎంపీపీ మంగలారపు మహేష్ ఫోలియో చుక్కలు వేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయిం చడమే కాకుండ తెలిసిన వారికి కూడ చెప్పి వేయించాలని సూచించారు.



# ఖని లో 6న మహిళా సదస్సు

**పిఓ డబ్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి**




గోదావరిఖని, మార్చి 3 (ప్రజా జ్యోతి) గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో ఈ నెల 6న మహిళా సదస్సు నిర్వహించనున్నట్లు ప్రగతిశీల మహిళా సంఘం(పిఓ డబ్లు) పెద్దపెల్లి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి తెలిపారు. ఆదివారం గోదావరిఖని గిఫ్ట్ కార్యాలయంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రామిక మహిళలు శ్రమ దోపిడీకి, రాజ్య హింసకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల ఫలితంగా మార్చి 8 స్త్రీలందరికీ విముక్తి ఉద్యమాల దినంగా నమోదయిందన్నారు.దీనిని పాలకులు వేడుకల రోజుగా మార్చారన్నారు. ఈ దేశంలో కార్మిక,ఆదివాసి, దళిత, బహుజన మహిళలకు తమ త్యాగాలతో పోరాటాల దినంగా నిలబెడుతున్నార న్నారు. ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారని, పితృస్వామ్య అణచివేత, కుటుంబ హింస, లైంగిక వేధింపులకు, హిందుత్వ కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా దీర్ఘకాలంగా పోరాడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిత్యం మహిళ లపై జరుగుతున్న హింసకు అత్యాచారాలకు,హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓ డబ్లు) పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహిళా సదస్సులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో పిఓ డబ్లు జిల్లా నాయకురాలు డి.బుచ్చమ్మ,ఈ 1.మంగ, కళ్యాణి,శంకరమ్మ పాల్గొన్నారు.

# నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**



జగిత్యాల టౌన్, మార్చి 3 (ప్రజాజ్యోతి): నిండైన జీవి తానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ మోతెవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైర్పర్సన్ జ్యోతి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండ ఉండేందుకు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియోను నిర్మూలించడానికి మంచి అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు నిమిషాలు కేటాయించి రెండు పోలియో చుక్కలు తప్పకుండ వేయించాలని కోరారు. పోలియో చుక్కల పట్ల ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని వాటి వల్ల ఎలాంటి ఇతర అనారోగ్యాలు రావని అందుకే ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించడమే కాకుండ తెలిసిన వారికి కూడ చెప్పి వేయించాలని జ్యోతి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ స్వాతి, సిబ్బంది పడాల మమత, మాదేశి శిరీషా, ఆశాలు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రియాల వాసికి వీరశైవ పురోహిత అవార్డు



కథలాపూర్, మార్చి 3(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం తాండ్రియా లకు చెందిన పురోహితుడు దుద్యాల రాజశేఖర్ వీరశైవ పురోహిత పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ హరిహర కళాభవన్ లో ప్రముఖ సేవా సాంస్కృతిక సంస్థ అయిన సర్. సీవి రామన్ అకాడమీ 27వ ఉగాది మహోత్సవం సందర్భంగా ఈ అవార్డును అందజే శారు. వీరశైవ పురోహిత పద్మభూ షణ్ అవార్డులో భాగంగా పురోహి తుడు రాజశేఖర్ కు ఆ సంస్థ ప్రము ఖులచే అవార్డుతో పాటు సువర్ణ కంకణం బహూకరించారు. వీరశైవ పురోహిత పద్మభూషణ్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని రాజశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు.

## జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేక పూజలు



బీరుపూర్ మార్చి 3 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలంలోని బీరుపూర్ శ్రీ లక్ష్మీనర సింహా స్వామి జాతర ఉత్సవాలు ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం రోజున దర్శనం చేసుకున్నారు. కమిటీ చైర్మన్ ఏనుగంటి సామ్రాట్, అర్చకులు అయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజే శారు. ఎస్పీ వెంట ఎస్సై గౌతమ్ పోవర్ అర్చకులు సంతోష్, మధుచార్యులు, రాజయ్య, లైన్ మెన్ సతీష్, తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు చుక్కలమందు వేయించాలి

**ఎంపీపీ జవ్వాజి రేవతి**



కథలాపూర్, మార్చి 3(ప్రజాజ్యోతి): ఐదేళ్లలోపు చిన్నారులకు ఓలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ జవ్వాజి రేవతి సూచించారు. ఆదివారం పల్స్ పోలియో కార్య క్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో చుక్కలు 4, 5 తేదీల్లో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుకలు వేస్తారని తెలిపారు. గ్రామాల్లో ఐదేళ్ల ల్లోపు పిల్లలను వారి తల్లి తండ్రులు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు వేయించి పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదేండ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

గంభీరావుపేట మార్చ్ 3 ( ప్రజా జ్యోతి) :అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేండ్లలోపు వారికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలి.పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్ర మాన్ని గంభీరావుపేట మండలంలోని గ్రామాలతో పాటు గజసింగారం లో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తప్పనిసరిగా ఐదేండ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈరోజు చుక్కల మందు వేసుకొని వారికి 4,5 తేదీల్లో(సోమ, మంగళవారం) పల్స్ పోలియో చుక్కలు వైద్య సిబ్బంది వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగ, ఆశ వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి) మార్చి –03: పిల్లలకు పోలియో సోకకుండా వుండే విధంగా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా రెండు పోలియో చుక్కలు వేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాతా,శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేసారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి భాధ్యత అని , భారత దేశం పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికి మనం జాగ్రత్తగా ఉండాలని, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. మార్చి 3న పోలియో ఆదివారంగా పరిగణించి జిల్లా వ్యాప్తంగా 381 పోలియో చుక్కలు వేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 4040 పోలియో వాయిల్స్ ను అన్ని కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని, బస్ స్టేషన్, రైల్వే ప్రాంగణాలలో సైతం 24 పోలియో ట్రాన్సిట్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, జిల్లాలో వలస కార్మికులు,



ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికుల కోసం 149 ప్రాంతాలను గుర్తించి అక్కడికి 24 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, వీటిని ప్రజలు వినియోగించుకుంటూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే తెలిపారు. 0–5 సంవత్సరాల లోపు పిల్లల నిండు జివితానికి రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేసేలా చూడాలని , పిల్లల భవిష్యత్తు విషయం గనుక ఎలాంటి అశ్రద్ద లేకుండా పనిచేయాలని అధికారులను ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. 90 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలకు పోలియో చుక్కలు పోలియో కేంద్రాల ద్వారా ఆదివారం అందిస్తామని , అనారోగ్య, ఇతర కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోని



పిల్లల కోసం వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి మార్చి 4 ,5 తేదీలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి వార్డుకు వెళ్లి తనిఖీలు చేపట్టి పేషెంట్ లను కలిసి వారీ ఆరోగ్య పరిస్థితులను, హాస్పిటల్ సదుపాయాలను అడిగి తెలుసుకొని, ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచుతూ, పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంభందిత వైద్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రెండు పోలింగ్ చుక్కలు నిండు జీవితానికి

**పదో వార్డ్ కౌన్సిలర్ గాదె మాధవి**

పెద్దపల్లి మార్చ్ 3( ప్రజా జ్యోతి) రెండు పోలింగ్ చుక్కలు నిండు జీవితానికి బలమని పదో వార్డ్ కౌన్సిలర్ గాదె మాధవి అన్నారు ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో రంగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలింగ్ చుక్కలు వేయించాలని రెండు పోలియో చుక్కలతో చిన్నారుల్లో అంగ వైకల్యాన్ని రూపుమాపుదామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా వర్కర్లు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్ మార్చ్ 3( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని వెంకటేశ్వర టెంపుల్ నుండి రహదారి నిర్మాణం కొరకు పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లో పట్టణాల్లో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మినిపాల స్వరూప ప్రకాష్ రావు, చిలుక సతీష్, దన్నయక్ దామోదర్ రావు, వెంకట రమణ రావు మాజీ సర్పంచ్ కవంపల్లి జమున తిరుపతి ఎంపీడీవో గ్రామ ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు

## రామాజీపేట్ లో ఘనంగా పల్స్ పోలియో



రాయికల్ మార్చి 03 (ప్రజా జ్యోతి) : దేశంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఫోలియో వ్యాక్సిన్ కార్యక్రమం రాయికల్ పట్టణంలో మండలంలోని రామాజీపేట్ తదితర వివిధ గ్రామాల్లో పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించారు. పోలియో వ్యాక్సిన్ లేక ముందు బాల్యంలో పిల్లలకు ఫోలియో జ్వరం రావడం ద్వారా కాళ్ళు చేతులు పడిపోయేవని 1955 లో జోనాస్ సాల్క్ అనే శాస్త్రవేత్త వ్యాక్సిన్ కనుగొన్నాడంతో 1961 వాణిజ్య ఉపయోగంలోకి వచ్చింది. పోలీయో రహిత సమాజ నిర్మాణంకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సంబంధిత అధికారులు కోరారు. రామాజీపేట్ కార్యక్రమంలో నాగెల్లి రమ సూర మమత, నాగిరెడ్డి లత తదితరు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50,000 వేలుడాక్టర్ల ఆర్థిక సహాయం



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి ), మార్చి 3: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీరుచంపేట్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మరవి ఇటీవల అకాల మృతి చెందాడు మృతుడికి భార్య కోమల ఇద్దరు కుమార్తెలు స్వార్తిక శ్రావతలు ఉన్నారు ఈయన మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ పచ్చిక సుగుణ సదాశివరెడ్డి డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి స్రవంతి దంపతులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలను మృతుడి కుటుంబీకులకు అందజేశారు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ దంపతులను మాజీ ఎంపీటీసీ పోచల సదానందం రామిడి తిరుపతిరెడ్డి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఉయ్యాల భాస్కర్ గౌడ్ తిప్పని సదయాలు కృతజ్ఞతలు తెలిపారు.



## బీసీ హాస్టల్ ను పునః ప్రారంభించాలనీ మంత్రి పొన్నంకు వినతి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

గంభీరావుపేట మార్చ్ 3 (ప్రజా జ్యోతి) : బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి. గంభీరావుపేట మండల కేంద్రంలో ఆధునిక హంగులతో నిర్మించిన కేజీ టు పీజీ క్యాంపస్ లో బీసీ హాస్టల్ లేక విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో గతంలో బీసీ హాస్టల్ ను విద్యార్థులు లేక మూసి వేయడం జరిగింది. గత ప్రభుత్వం బీసీ హాస్టల్ ను ప్రారంభించలేదు. కేజీ టు పీజీ క్యాంపస్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని, బీసీ హాస్టల్ ను పున ప్రారంభించాలని మంత్రికి వినతి పత్రం సమర్పించాన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్. మంత్రి సానుకూలంగా స్పందించాడని తెలిపారు.

## ఈత చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



సిరిసిల్ల, మార్చి 3, (ప్రజాజ్యోతి): తంగళ్ళపల్లి మండలం జిల్లాల గ్రామానికి చెందిన బాలసాని గుండయ్య (50) సంవత్సరాల గీత కార్మికుడు గత డిసెంబర్ లో ప్రమాదవశాత్తు ఈత చెట్టుపై నుండి పడి వెన్నుముకకు, ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రులో చేరిన గుండయ్యకు వైద్యం నిమిత్తం సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యాయి. గత మూడు నెలల నుంచి మంచం మీదనే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. వెన్నుపూసకు గాయం అవ్వడంతో ముందు ముందు మరిన్ని సర్జరీలు ఉన్నాయని, వాటి నిమిత్తం ప్రభుత్వం ఆదుకోవాలని మీడియా ముందు బాధితుడు గుండయ్య కన్నీరు మున్నీరయ్యాడు. నిరుపేద గీత కార్మికుడైన గుండయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల ముందే కార్పొరేషన్ ప్రకటించాలి

**మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య**

సిరిసిల్ల, మార్చి 3, (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికలకు ముందే మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించాలని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన సమావేశం ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మొట్టమొదటిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు కుల అభివృద్ధి కోసం పాటుపడాలని, గతంలో ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేదని పార్టీలకు అతీతంగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పోరాటం చేస్తున్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అడిగిన కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వారి మేనిఫెస్టోలో చేర్చారని ఆయన అన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. వేములవాడ శాసనసభ్యులు




ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి మున్నూరు కాపులను గౌరవించాలని ఆయన అన్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు కొండ సురేఖ సీతక్కలు మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రభుత్వం నుంచి ఇప్పించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు రాష్ట్ర యూత్ అధ్యక్షులు బండి సంజయ్, ఎడ్ల రవి, ఆర్వి మహేందర్ కుమార్, చింతపండు మహేందర్, నీలి శంకరయ్య, కల్లూరి రాజు అగ్గి రాములు, ధూమాల రవి, బండారి శ్యామ్, గుర్రం శ్రీనివాస్, ఆకుల సత్యానారాయణ, ఎర్రం మల్లయ్య, ఇప్పపూల లక్ష్మణ్, బత్తుల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఎస్సి ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సమావేశం



జగిత్యాల టౌన్, మార్చి 3 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని జిల్లా తెలంగాణ కార్మిక నిర్మాణ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన జగిత్యాల జిల్లా ఎస్సి ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కటుకూరి మల్లేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సి ఎస్టీ జర్నలిస్టులు అందరూ సకాలంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు గొడిసెల రమేష్, ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్, గౌరవ అధ్యక్షుడు బురం సంజీవ్, ఉబిది రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆది శ్రీనివాస్, కేకె మహేందర్ రెడ్డి

వేములవాడ, మార్చి 3, (ప్రజాజ్యోతి): ఈ నెల 07వ తేదీన జిల్లాకు వస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డిలు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన పలు సమస్యలు వివరించారు.

## అకాల మృతి చెందిన తండ్రి

**అనాధలైన కుటుంబం**
**అపర్ణ హస్తం కోసం ఎదురుచూపు**

కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి ) మార్చి 3: మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన నిమ్మరవి అనే నిరుపేద ఇటీవల ఆ కాల మృతి చెందాడు మృతుడికి భార్య కోమల కూతుళ్లు సాత్విక శ్రావిత లు ఉన్నారు ఈయన మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది ఆర్థికంగా కుటుంబం దీనస్థితిలో ఉంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ పోచల సదానందం కోరుతున్నారు

## ల్యాండ్ సర్వేయర్, ప్లంబర్ పై ఉచిత శిక్షణ

సిరిసిల్ల, మార్చి 3, (ప్రజాజ్యోతి): ఉచిత శిక్షణ ఉపాధి కల్పనా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా లేబర్ కార్డు కలిగిన 18–35 సంవత్సరాల లోపు కలిగిన వారికి సిరిసిల్ల ఎమ్మార్వో ఆఫీస్ పక్కన గల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో ఉచితంగా ల్యాండ్ సర్వేయార్ (ఇంటర్ ఆపై చదువు), ప్లంబర్ (టెన్త్ లోపల చదువు) మూడు నెలల శిక్షణ ఇవ్వబడుతున్నట్లు తెలిపారు. శిక్షణలో మధ్యాహ్న భోజనంతో పాటు బ్యాగు, టీషర్టు, హెల్మెట్, బాక్సులు, ప్రభుత్వ సర్టిఫికేట్ ఇచ్చి, ప్రైవేట్ రంగంలో ఉద్యోగం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి శిక్షణ విదేశాలకు వెళ్లడానికి ఎంతో ఉపయోగపడుతుందని, మార్చి 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9440452346, 9705049437, 9390821410 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



రాయికల్ మార్చి 03 (ప్రజా జ్యోతి) : రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన నాయిని ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన చింతకింది రామచంద్రం అనే వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఐలాపూర్ గ్రామానికి చెందిన చింతకింది రామచంద్రం అనునతడు ఇటిక్యాల గ్రామ శివారున గల భూమి విషయంలో అతనికి మరియు ఇటిక్యాల కి చెందిన మాదిగ కులస్తులకు తగాదాలు ఉన్నవనీ,శుక్రవారం మధ్యాహ్నం సమయంలో రామచంద్రం జేసిబి సాయంతో భూమిని చదును చేస్తుండగా,ఆపడానికి వచ్చిన వ్యక్తులను కులం పేరుతో దూషించగా,నాయిని ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**గ్రామంలో డిఎస్పి విచారణ..**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణలో భాగంగా జగిత్యాల డిఎస్పి రఘు చందర్ గ్రామంలో విచారణ చేపట్టారు.సంఘటన స్థలానికి వెళ్లి సాక్షులను విచారించి, వివరాలను నమోదు చేసుకున్నారు.

# యువతకు సహనం చాలా అవసరం

**జస్ట్ వద్దు మస్ట్ రూల్స్ పాటిద్దాం...**
**ట్రాఫిక్ పోలీసుల డ్యూటీలను గౌరవిద్దాం..**





మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 3 ( ప్రజా జ్యోతి) : కొందరు యువకులు యూ టర్న్ చాలా దూరంలో ఉందని దగ్గర ఉన్న టర్నింగ్ తో వెళ్తూ ఉంటారు ఆ సమయంలో అటుగా వచ్చేవారు యాక్సిడెంట్ కు గురై కొందరు దెబ్బల పాలైతే,మరు కొందరి ప్రాణాలు గాల్లోకి వెళుతున్నాయి. అధిక స్పీడ్ గా వెళుతుండడంతో రోడ్డు దాటే చిన్నారులకు, మహిళలకు, పాదచారులకు, ప్రమాదవశాత్తు వాహనాలు ఢీకొని అంగ వికలాంగుల అవుతున్నట్లు అక్కడక్కడా వింటూనే ఉంటాం. ఇందులో భాగంగా ట్రాఫిక్ డిపార్ట్మెంట్ రోడ్డుపైన డ్యూటీ చేస్తుంది చాలన్ల కోసం కాదని జనాల ప్రాణ రక్షణ కొరకు డ్యూటీ చేస్తున్నారు ఇది తెలుసుకుంటే అన్ని విధాలుగా లాభం ఉంటుంది. కొందరు యువకులు హెల్మెట్ పెట్టుకోక, కారులో బెల్ట్ సీటు పెట్టుకోక ,ఎంతో మంది డ్రైవ్ చేస్తూ వాహనాలు అదుపుతప్పి ప్రాణాలు కోల్పోతున్నారు. ఓవర్ స్పీడు, ఓవర్టేక్ వల్ల లక్షల మంది జీవితాలు బలైతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇవి ఆగాలంటే జస్ట్ రూల్ పాటిస్తే చాలు. మనం రూల్ పాటించి ట్రాఫిక్ డిపార్ట్మెంట్ కు గౌరవం ఇస్తే చాలు మనం మన ఇళ్లకు సేఫ్ గా వెళ్లాలని వాళ్లు ఇల్లు వదిలి ఎండలోనా, వానలోన రోడ్డుమీద నిలిచి ఉంటున్నారు. వారికి ఈ సందర్భంగా సెల్యూట్ చేద్దాం.

**వివరాల్లోకి వెళితే...**

భారతావనిలో భారతిని పూజించాలి.ముఖ్యంగా కన్న అమ్మానాన్నలను ప్రేమించాలి.గురువులను పూజించాలి.ఈ ప్రపంచమంతా నా కుటుంబం అనే భావనను కలిగి ఉండాలి.వసుధను ముద్దాడాలి.రామాయణములో శ్రీరాముడన్నా 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ'-మాటలను గుర్తు చేసుకోవాలి.మరో మాటల్లో చెప్పాలంటే మాతృదేవో భవ! పితృదేవో భవ! ఆచార్య దేవోభవ! అతిథి దేవోభవ! అన్ని ఆర్యోక్తులను ప్రతి యువకుడు, యువతీ పాటించాలి.దేశాన్నికంటికి రెప్పలా కాపాడుతున్నా సైనికులపై మమతలను చూపాలి.ప్రతి గింజను పండించునదే రైతుదేవునకు మొక్కాలి.ప్రతి భారతీయునితో సన్మిత్రత్వమును పెంచుకోవాలి.తోటివారిని గౌరవించాలి.ముఖ్యంగా బాలబాలికలకు వీటిని బోధించాలి.యుక్త వయస్సు వచ్చేసరికి, దేశమును ప్రేమించాలి.వసుధయే నా కుటుంబము అనే భావనలు కలుగుతాయి.వీటీనే మనము మానవీయ, నైతిక విలువలు గా గొప్పగా చెప్పుకుంటాము.దేశమును ప్రేమించుమన్నా అని గురజాడ వారు ఏనాడో చెప్పారు.చిన్నప్పటినుండే పిల్లలకు దైవభక్తిని దేశభక్తిని వారి హృదయాల్లో నాటింపజేయాలి.రాగ అనురాగాలను పంచేటట్లు చేయాలి.లోకహితమే నా కర్తవ్యము అనే విశాలభావాలను వారి మనసుల్లో నింపాలి..ఇక మారుతున్న నేటి ప్రస్తుత సమాజములో యువతకు ఓపిక ఉండదు.అంటే సహనము ఉండదు.త్యాగము అంతకంటే ఉండదు.కాలము నీ కోసం, నా కోసం,ఎవరికోసం ఆగదు.ఆ కాలాన్ని మనకు అనుకూలంగా మార్చుకోవాలి.కాలమును పసిగట్టారు.సమాజమును పరిశీలించాలి.శోధించాలి.అన్వేషించాలి.మన జీవనానికి, జీవితానికి సహనమును అలవాటు జేసుకోవాలి. .సహనము లేకపోవడము వలన ,ఓపిక నశించడం వలన యువత మరణకూపములో పడుచున్నది.రహదారుల్లో వాహనచోదకులు ఎక్కువైనారు.తల్లిదండ్రులు ప్రేమతో బైకులు కొనిచ్చితే, విచ్చలవిడిగా, చాలా స్పీడుగా రోడ్లపై ఇష్టారీతిన బైకులను నడుపుచున్నారు.వేగ గమనాన్ని పెంచుతున్నారు.బైకులు కంట్రోల్ గాక ఎదుటివారికి గుద్ది, యాక్సిడెంట్ లో అక్కడికక్కడనే మరణిస్తున్నారు .కారణం తల్లిదండ్రులు స్వేచ్ఛా జీవితమును వారి పిల్లలకు అలవాటు చేయడమే.పిల్లలమాటను వినడమే వారి వంతు అయింది.మారుతున్న నేటి సమాజములో యువత మారితే, సహనము రాగలదు.తినే ఆహారములో కల్తి .త్రాగే నీరు కల్తి.పీల్చే గాలి కల్తి.ముఖ్యంగా వాహనాలను నడిపేవారు ధనవంతులు ఉంటారు.పేదవారు ఉంటారు.మరణిస్తే, తేడా లేకుండగా స్మశానానికి సరిసమానంగా వెళ్ళవలసిందే. ట్రాఫిక్ పోలీసులు ఎన్నో ఆంక్షలను పెడుతున్నారంటే మన మంచికోసమేనని ఆలోచించే వాహనదారులు ఎంతమంది ఉన్నారు..రక్షణశాఖ 24 గంటలు మన సేవకేనన్న ఆలోచన ప్రతి ఒక్కరికి రావాలి.రోడుమీద మనము బండి నడుపుతున్నామంటే మన ఫ్యామిలీ గుర్తుకు రావాలి.మన జాతీయ జెండా గుర్తుకు రావాలి.మన జాతీయ గీతము గుర్తుకు రావాలి.మన బిడ్డలు గుర్తుకు రావాలి.చేసుకున్న భార్య గుర్తుకు రావాలి.అమ్మానాన్నలు గుర్తుకు రావాలి.మనము తినే ఆహారము అలవాట్లే మనకు చికాగు, కోపము తెప్పిస్తుంటాయి.మన ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి.ప్రతి మనిషి అరిషడ్వర్గాలను వదిలిపెట్టాలి.అంటే కామము, క్రోధము,లోభము, మోహము,మదము, మాత్సర్యములను పూర్తిగా వదిలిపెట్టాలి....సమాజములో ప్రతిమనిషి కష్టాలతో బతుకుతున్నాడు.సుఖాలను అనుభవించుచున్నాడు.కాని ఈ అరిషడ్వర్గాలను వదిలి పెట్టడము లేదు.అందుకే ఈ అపాయములో పడుతున్నారు.....రోడ్లపై వాహనాలను నడిపే ప్రతి పౌరుడు తన కుటుంబమును గుర్తు జేసుకొని బైక్ నడపాలి.తన దేశగౌరవాన్ని గుర్తెరిగి బైకు నడపాలి.ట్రాఫిక్ పోలీసు చెప్పేసూత్రాలను పాటించాలి.ఇంటికి చేరేంతవరకు ప్రతి నిమిషము యమపాశమేనని గ్రహించాలి.తొందరపాటును విడనాడాలి.పొరపాటును చేయకుండా బైకును,కారును ఇలా అందరూ వాహనదారులు నడపాలి.ముఖ్యంగా కుటుంబమును గుర్తు జేసుకోవాలి.యువత మారాలి.తల్లిదండ్రులు పిల్లలకు మానవీయ మూల్యాలను నేర్పాలి.యాక్సిడెంట్ లు కావు.యువత మంచిమార్గమును ఎంచుకోవాలి.మంచికై మంచి ఆలోచనలను కలిగి ఉండాలి.

## కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోం

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే కుట్రలు**
**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్**

కరీంనగర్, మార్చి 3, (ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరంలో చాలా ప్రాంతాల్లో నీటి సరఫరా అని తగ్గించడం జరిగిందని, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలో భాగమేనని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ నగరంలో ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి, కూడల శిరీష్ లతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ నగర మేయర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వార్థపూరితంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో నగర ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నగరంలో తాగునీటి సరఫరాని చాలా ప్రాంతాల్లో తగ్గించడం, అలాగే స్మార్ట్ సిటీ పనుల్లో చెడిపోయినటు వంటి నీటి సరఫరా పైపులని బాగు చేయకపోవడం, దీని ద్వారా తాగునీరులో పారిశుధ్య మురుగునీరు కలవడం వీటన్నింటిని బూచిగా చూపించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు. అలాగే ఎంపీగా ఉన్నటువంటి బండి సంజయ్ ఏ రోజు కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా నగర ప్రజల సమస్యలను ఏ రోజు కూడా పట్టించుకోకుండా, వాటిపై పర్యవేక్షణ చేయకుండా తన సోమరితత్వాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాడని, ఆయనని ఏమాత్రం కరీంనగర్ ప్రజలు నాయకునిగా ఎన్నుకోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ ప్రజలకు త్రాగునీరు సరఫరాని ప్రతిరోజు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. అలాగే ముట్టడి కార్యక్రమాలని చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ తమ విధులను నిస్వార్థంగా నిర్వర్తించి, కరీంనగర్ నగర ప్రజల అందరికీ సమానమైన అభివృద్ధిని అందించాలని హితవు పలికారు.



## గురుకుల జూనియర్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా ఎన్నికైన ఆరే నరేష్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 3 ( ప్రజా జ్యోతి) :గురుకుల జూనియర్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా మెట్ పల్లి పట్టణానికి చెందిన ఆరే నరేష్ ఎన్నికైనాడు. మ్యాథమెటిక్స్ రాష్ట్రంలో 44వ ర్యాంక్ సాధించాడు. కాగా ఇతని తల్లి తండ్రి ఆరే గంగు, భూమన్న కూలి పని చేస్తూ కష్టపడి చదివించారు. లెక్చరర్ గా ఎన్నికైనందుకు గాను ఆరె నరేష్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు ప్రజా వాణి రద్దు

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



సిరిసిల్ల, మార్చి 3, (ప్రజా జ్యోతి): ప్రతి సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించబడే గ్రీవెన్స్ డే (ప్రజావాణి)ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా ప్రజావాణి గ్రీవెన్స్ డే రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటన లో తెలిపారు. కావున ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం రోజున ప్రజలు ఎవరు తమ ఫిర్యాదు దరఖాస్తు లను అందజేసేందుకు కలెక్టరేట్ కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.